క్లుప్తంగా

రూ.54,116 విరాళం



విరాళం అందిస్తున్న విజయలక్ష్మిచంద్రారెడ్డి

చొప్పదండి: మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర మణికంఠ ఆలయ అన్నదాన ట్రస్టు ఏర్పాటుకు పట్టణానికి చెందిన గుర్రం విజయలక్ష్మిచంద్రారెడ్డి కుటుంబ సభ్యులు రూ.54,116 ఆలయ కమిటీ అధ్యక్షుడు బొడిగె వెంకటేశ్ గౌడ్‌కు శుక్రవారం అందజేశారు. దాతలు ముందుకు వచ్చి విరాళం అందజేయాలని అధ్యక్షుడు కోరాడు. కార్యక్రమంలో చేవూరి సత్యనారాయణ, బొడిగె వెంకన్న, ఎన్నం మునీందర్, దండె సత్యానందం, పొరండ్ల భాస్కర్, కత్తి రమేశ్, గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, పిట్టల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ల అందజేత



కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న చైర్మన్

చొప్పదండి: చొప్పదండి వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘంలో శుక్రవారం క్రిబ్‌కో ఎరువుల కంపెనీ అందజేసిన కుట్టు మిషన్లను మూడు నిరుపేద కుటుంబాలకు సంఘం చైర్మన్ వెల్మ మల్లారెడ్డి, క్రిబ్‌కో జిల్లా మేనేజర్ ప్రేమ్‌తేజనాయుడు అందజేశారు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ.. క్రిబ్‌కో కంపెనీవారు చొప్పదండి సహకార సంఘాన్ని దత్తత తీసుకొని అభివృద్ధికి సహకరిస్తున్నారని, ఎరువులు అమ్మడంతో పాటు సామాజిక కార్యక్రమాలు చేపడుతుందని, సంఘానికి రూ.25 వేలు విలువ చేసే వాటర్‌కూలర్, రూ.యాభైవేలు విలువ చేసే కుర్చీలు అందజేయడంతో పాటు వైద్య శిబిరాలు నిర్వహించిందన్నారు. కార్యక్రమంలో ముద్దం మహేశ్‌గౌడ్, గుర్రం ఆనంద రెడ్డి, కల్లెం లక్ష్మారెడ్డి, కార్యదర్శి కల్లెం తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

డ్రాయింగ్ కిట్లు పంపిణీ



డ్రాయింగ్ కిట్లతో విద్యార్థులు

హుజూరాబాద్: మండలంలోని సింగాపూర్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు తెలుగు ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు డ్రాయింగ్, పెయింటింగ్‌లో ఆసక్తి ఉన్న విద్యార్థులకు డ్రాయింగ్ కిట్లను సమకూర్చగా శుక్రవారం ఎంఈవో భూపతి శ్రీనివాస్ పంపిణీ చేశారు. సుమారు 20 మంది విద్యార్థులకు కిట్లు అందజేశారు.

పనులు ప్రారంభం



శంకరపట్నం: రెండేళ్లుగా నిలిచిన కొత్తగట్టు మత్స్యగిరీంద్రస్వామి కల్యాణ మండపం మిగులు పనులను శుక్రవారం ఆలయ చైర్మన్ మల్లారెడ్డి ప్రారంభించారు. కల్యాణ మండపం పనులు బ్రహ్మోత్సవాల వరకు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు బస్వయ్య, రాజిరెడ్డి, తిరుపతి, డైరెక్టర్లు పాల్గొన్నారు.


భూ ఆక్రమణపై ఫిర్యాదు



డీటీకి ఫిర్యాదు చేస్తున్న మత్స్యకారులు

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు గ్రామ శివారులో భూరుకుంట భూమిని జేసీబీతో అక్రమంగా చదును చేశారని డిప్యూటీ తహసీల్దార్ మల్లేశంకు మత్స్యకారులు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఓ వ్యక్తి జేసీబీ కుంట మత్తడి వద్ద భూమి చదును చేస్తుండగా అడ్డుకున్నామని, గురువారం రాత్రి మత్తడి కొంత మేర తొలగించి శిఖంభూమి ఆక్రమించేందుకు చదును చేశాడని ఆక్రమణకు పాల్పడిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరారు. డీటీతోపాటు సాగునీటిశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు.

నిధులు మంజూరు చేయాలి



హుజూరాబాద్: పట్టణ శివారులోని బోర్నపల్లి రోడ్డులో ఉన్న షాదీఖానలో సౌకర్యాల కల్పనకు నిధులు మంజూరు చేయాలని పట్టణ జామే మసీద్ ఈద్గా ఖబ్రస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు డి. శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్‌బాబులకు విన్నవించారు. శుక్రవారం శిథిలావస్థలో ఉన్న షాదీఖానను పరిశీలించి మాట్లాడారు.

రంగులు వేసేదెన్నడో..!

- అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తయి ఎనిమిది నెలలు
- అధ్వానంగా దర్శనమిస్తున్న ప్రభుత్వ పాఠశాలలు



అధ్వానంగా కనిపిస్తున్న మండల కేంద్రంలోని బాలికల పాఠశాల గోడలు, కిటికీలు

మానకొండూర్: ప్రభుత్వ పాఠశాలలకు మరమ్మతులు, అన్నిరకాల వసతులు కల్పించి ప్రైవేటు స్కూళ్లకు దీటుగా తయారు చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరుశాతం పెంచే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తయి ఎనిమిది నెలలు గడుస్తున్నా రంగులు వేయక పోవడంతో స్కూళ్లు అధ్వాన్నంగా దర్శనమిస్తున్నాయి. పాఠశాలలకు రంగులు వేసి ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు కోరుతున్నారు.

గుర్తించిన పాఠశాలల్లో పనులు

మండలంలోని 23 ప్రభుత్వ పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాలల కిందట ఎంపిక చేయగా గత ప్రభుత్వం మన ఊరు మనబడి కింద 19 ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసింది. అమ్మ ఆదర్శ పాఠశాల్లో విద్యుత్, మరుగుదొడ్ల నిర్మాణాలు, తాగునీటి వసతి, మేజర్, మైనర్ పనులు చేపట్టాల్సి ఉండగా పనుల బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించింది. మహిళా సంఘాలు ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పనులు పూర్తి చేసి ఎనిమిది నెలలు గడుస్తున్నాయి. 12 పాఠశాలలకు మాత్రమే బిల్లులు అందాయని అధికారులు చెబుతున్నారు. మిగితా 11 పాఠశాలలకు బిల్లులు ఇంతవరకూ అందలేదు. మనఊరు మనబడి ప్రణాళికలో భాగంగా మండలంలోని నిజాయితీగూడెం, చెంజర్ల, అన్నారం గ్రామాల్లోని పాఠశాలల్లో మరమ్మతు పనులుపూర్తయ్యాయి. మిగితా 16 ప్రభుత్వ పాఠశాలల్లో అడపాదడపా పనులు చేశారు. మనఊరు మనబడిలో భాగంగా ఆయా పాఠశాలలకు ప్రహరీ, టాయ్‌లెట్స్ నిర్మాణం, నీటివసతితో పాటు మొత్తం 12 రకాల పనులు చేపట్టాల్సి ఉంది. మరమ్మతుల కోసం గుర్తించిన పాఠశాలల్లో కొంత వరకూ పనులు చేసి మధ్యలోనే వదిలేశారు. నిధుల కొరతనో మరే కారణమో తెలియదు కానీ పనులు ముందుకుసాగడం లేదు.



రంగులు వేయక అధ్వానం

మరమ్మతు పనులు చేసిన అనంతరం పాఠశాలలకు రంగులు వేసి అందంగా తీర్చిదిద్దాల్సి ఉంది. ఎలక్ట్రిసిటీ పనులు, కిటికీలు, దర్వాజలు, మరుగుదొడ్లు, మరమ్మతుల కోసం గోడలను కొంత వరకూ ప్రత్యేక మిషనరీలతో కట్ చేస్తూ పనులు చేపట్టారు. అనంతరం గోడలకు ఇసుక సిమెంటుతో ప్లాస్టింగ్ చేయడంతో అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. మరమ్మతు పనుల అనంతరం పాఠశాలలకు రంగులు వేయాలని, ఈ బాధ్యతలు ఏజెన్సీలు నిర్వహిస్తాయని అధికారులు చెబుతున్నారు. కానీ ఇంతవరకు ఏ ఏజెన్సీ కూడా రంగులు వేయించేందుకు ముందుకురావడం లేదని తెలుస్తోంది. పనులను ప్రభుత్వం త్వరగా పూర్తి చేసి అధ్వానంగా ఉన్న పాఠశాలలను అందంగా తీర్చిదిద్దాలని గ్రామస్తులు కోరుతున్నారు. రూ.లక్షలు వెచ్చించి పనులు చేపట్టినా పనులు పూర్తికాక పోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాఠశాలలకు రంగులు వేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఎంఈవో మధుసూదనాచారిని వివరణ కోరగా అమ్మ ఆదర్శ పాఠశాలల్లో ఎలక్ట్రిసిటీ, మరుగుదొడ్డి పనులు, తాగునీటి వసతి, ఇంకా ఇతరత్రా పనులు మహిళా సంఘాల ద్వారా చేపట్టడం జరిగింది. పాఠశాలలకు రంగులు వేయాల్సి ఉంది. ఈపని ఏజెన్సీల ద్వారా జరగనుంది కానీ ఇంతవరకు ఏ ఏజెన్సీవారు ముందుకురావడంలేదని తెలిపారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



రామడుగు: వెదిర అంగన్‌వాడీ చిన్నారులతో అధికారులు, తదితరులు

మానకొండూర్: మండలంలోని ఖాదర్‌గూడెం అంగన్‌వాడీటీచర్ బూస రేణుక చిన్నారులకు రెండు జతల దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం శుక్రవారం సభ నిర్వహించి, పిల్లల బరువు, ఎత్తు కొలిచారు. గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ఇల్లందకుంట: పౌష్టికాహారంతోనే ఆరోగ్యవంతమైన జీవనం సాగించవచ్చని ఇల్లందకుంట పీహెచ్‌సీ డాక్టర్ తులసిదాస్‌అన్నారు. మండలంలోని చిన్న కోమటిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో బాల్యవివాహాలు చేయొద్దని మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. మహిళలు శుక్రవారం సభను వినియోగించుకోవాలన్నారు. ఎంపీడీవో పుల్లయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి, మహిళలు పాల్గొన్నారు.

రామడుగు: అంగన్‌వాడీ సేవలను చిన్నారులు, గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి అనిల్‌కుమార్ సూచించారు. మండలంలోని వెదిర అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటలక్ష్మీ, ఎంపీడీవో రాజేశ్వరి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సుధారాణి, శశికిరణ్, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్, హెచ్‌ఎం సరళ, అంగన్‌వాడీ టీచర్లు భాగ్యారాణి, పద్మ, సునీత, శ్వేత, గౌతమి, విజయ పాల్గొన్నారు.



మానకొండూర్: చిన్నారులతో అంగన్‌వాడీ టీచర్

మధ్యాహ్న భోజన బిల్లులు చెల్లించాలి

కరీంనగర్‌రూరల్: మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ప్రతినెలా సక్రమంగా బిల్లులు చెల్లించాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుదర్శన్‌రెడ్డి, చంద్రశేఖర్ కోరారు. శుక్రవారం కరీంనగర్‌లోని జిల్లా కార్యాలయంలో జరిగిన టీటీయూ కరీంనగర్ మండల శాఖ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బిల్లులను చెల్లించకపోవడంతో భోజనంలో నాణ్యత సరిగ్గా లేక ప్రధానోపాధ్యాయులకు సమస్యగా మారిందన్నారు. స్కావెంజర్లకు నిధులు విడుదల చేయాలని, సీసీఈ విధానంపై పునఃసమీక్ష చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఈశ్వరయ్య, మహేందర్, ఆంజనేయులు, ఇన్నారెడ్డి, సుగుణాకర్‌రావు, రాజశేఖర్, విజయలక్ష్మి, సరిత తదితరులు పాల్గొన్నారు.

టీటీయూ మండల కార్యవర్గం ఎన్నిక

టీటీయూ మండల శాఖ అధ్యక్షుడిగా పెంచాల సుగుణాకర్, ప్రధాన కార్యదర్శిగా కత్తి రాజశేఖర్, అసోసియేట్ అధ్యక్షులుగా పి.ఇన్నారెడ్డి, పి.సరిత, ఉపాధ్యక్షులుగా కె.తిరుపతి, సీహెచ్.విజయలక్ష్మి, కార్యదర్శులుగా శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.ఉమారాణి ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి ఈశ్వరయ్య తెలిపారు.



మాట్లాడుతున్న టీటీయూ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్



ఫుల్ రష్

గన్నేరువరం: ఉచిత బస్సుతో ప్రయాణికుల రద్దీ పెరిగింది. మండలంలోని ఖాసీంపేట శ్రీమానసాదేవిదర్శనానికి భక్తులు జిల్లా కేంద్రం నుంచి భారీగా తరలివస్తున్నారు. మంగళవారం, శుక్రవారం అమ్మవారి ప్రత్యేక దర్శనానికి బస్సుల్లో మహిళలు కిక్కిరిసి ప్రయాణం చేస్తున్నారు. కార్తీక మాసం కావడంతో శుక్రవారం కరీంనగర్ నుంచి గన్నేరువరం, ఖాసీంపేట, మైలారం వరకు వెళ్లే బస్సులో సుమారు 150 మందికిపైగా ప్రయాణం చేసినట్టు తెలుస్తోంది. ప్రతిరోజు ఉదయం 7:30 నుంచి 9:30 గంటల మధ్య మూడు బస్సు సర్వీసులు నడుపుతున్నారు. అయినా సరిపోవడం లేదని, మంగళవారం, శుక్రవారాల్లో మరిన్ని బస్సులను నడపాలని మహిళలు కోరుతున్నారు.

నియామకం

గన్నేరువరం: తెలంగాణ చేనేత ఐక్యవేదిక న్యాయ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గన్నేరువరంకు చెందిన ప్రముఖ న్యాయవాది బూర తిరుపతి నియామకమయ్యారు. ఈమేరకు రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. పద్మశాలీ చైతన్యం, కులబంధువుల న్యాయ సలహాల కోసం నిరంతరం కృషి చేస్తానని, నియామకానికి సహకరించిన వారందరికి తిరుపతి కృతజ్ఞతలు తెలియజేశారు.

పలువురికి సన్మానం



అజయ్‌గౌడ్‌ను సన్మానిస్తున్న నాయకులు

జమ్మికుంట: జమ్మికుంట గౌడ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన పంజాల అజయ్‌గౌడ్‌ను కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేశిని కోటి, కౌన్సిలర్ బొంగోని వీరన్న, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేశ్ శుక్రవారం పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. గౌడ సంఘం గీత కార్మికుల సమస్యల పరిష్కారంలో ముందుండాలని, ప్రభుత్వ పరంగా అందించాల్సిన పథకాలపై దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గడ్డం దీక్షిత్, ఇంగిలే రామారావు, సలీం, ముద్దమల్ల రవి, కిరణ్‌గౌడ్ పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, డైరెక్టర్‌కు..

శంకరపట్నం: హుజూరాబాద్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, డైరెక్టర్ తునుకు ప్రభాకర్‌ను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్, బస్వయ్య, ఆరీఫ్, చంద్రమౌళి, దేవరాజ్, మహేందర్, తిరుపతి, సంపత్, అఖిల్, కుమారస్వామి, సదానందం ఉన్నారు.

మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడికి..

జమ్మికుంట: మేదరి కుల సంఘాన్ని గుర్తించినందుకు కరీంనగర్ జిల్లా మేదరి సంఘం అధ్యక్షుడు రవీందర్ కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ధన్యవాదాలు తెలిపారు. వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడిగా రాకేశ్ నియామకమయ్యారు. ఈసందర్భంగా శుక్రవారం రాకేశ్‌ను కరీంనగర్ మేదరి సంఘం అధ్యక్షతన పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. గత ప్రభుత్వాలు మేదరి కులాన్ని పట్టించుకోలేదని, రాజకీయంగా ఎదగడానికి అవకాశం కల్పించలేదని, మేదరి కుల ట్రస్ట్ ఏర్పాటు చేసి సహకారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజనర్సు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలిపిరెడ్డి లచ్చయ్య, కరీంనగర్ నగర అధ్యక్షుడు రమేశ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి సిలువేరి సత్యనారాయణ, నాయకులు గంగాధర్, పర్లరాజు, మొలుగూరి కుమారస్వామి, సూరిపీడ బాలయ్య, పిట్టల కనుకయ్య, ఎనగందుల రమేశ్ పాల్గొన్నారు.

‘విద్యా వ్యవస్థను గాలికొదిలారు’

వీణవంక: విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టు పట్టిస్తోందని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి అప్పని హరీశ్‌వర్మ అన్నారు. మండల కేంద్రంలో శనివారం మట్లాడారు. సీఎం తనవద్దే విద్యాశాఖ ఉంచుకొని విద్యా వ్యవస్థను పూర్తిగా గాలికొదిలేశాడని ఆరోపించారు. గురుకుల పాఠశాలలో వరుస మరణాలు జరుగుతున్నా సీఎం రేవంత్‌రెడ్డి నిమ్మకునీరెత్తిన్నట్టుగా వ్యవహరించడం సరికాదని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమం కోసం ఎన్నో ఇబ్బందులు పడినా విద్యార్థి ఉద్యమ నాయకులను అణిచివేయాలనుకోవడం సిగ్గుచేటన్నారు,.



శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం మెయిన్ రోడ్డు పక్కన మంచినీటి పైపులైన్ లీకేజీకి శుక్రవారం మరమ్మతు చేశారు. ఈ నెల 27న పైపులైన్ లీకేజీపై ‘సాక్షి’ లో కథనం ప్రచురితం కావడంతో పంచాయతీ కార్యదర్శి నర్సయ్య స్పందించారు. గ్రామ పంచాయతీ సిబ్బందితో మరమ్మతు చేయించడంతో ప్రజలకు తాగు నీటి సరాఫరాకు ఇబ్బందులు తొలగిపోయాయి.

సాక్షి స్పందన

భూ నిర్వాసితులకు పరిహారం

రామడుగు: మండల కేంద్రం సమీపంలోని వాగుపై బ్రిడ్జి నిర్మాణంతో భూమి కోల్పోయిన బాధితులకు ఇచ్చిన మాట ప్రకారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రభుత్వం నుంచి పరిహారం మంజూరు చేయించారు. రూ.కోటికిపై నిధులు మంజూరు చేయించగా భూనిర్వాసితులు, కాంగ్రెస్ పార్టీ రామడుగు అధ్యక్షుడు జవ్వాజి హరీశ్ శనివారం ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

హుజూరాబాద్: మధ్యాహ్నం భోజనం వండటంలో నిర్వాహకులు నాణ్యత పాటించాలని హుజూరాబాద్ ఎంఈవో భూపతి శ్రీనివాస్ తెలిపారు. పలు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని శుక్రవారం పరిశీలించారు. మధ్యాహ్న భోజనం సరిగా ఉండడం లేదన్న ఆరోపణల నేపథ్యంలో ఎంఈవోలు తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలని ప్రభుత్వం సూచించడంతో శుక్రవారం ఎంఈవో శ్రీనివాస్ జెడ్పీ బాయ్స్ , ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో జరిగే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. భోజనం, కూరల నాణ్యత పరిశీలించిన అనంతరం పిల్లలకు వడ్డించాలని సూచించారు. వెంట సీఆర్పీలు, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు ఉన్నారు.

వీణవంక: విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని ఎంఈవో శోభారాణి సూచించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కేజీబీవీ, మోడల్ స్కూల్‌లో మధ్యాహ్న భోజన నిర్వాహకులతో మండల కేంద్రంలో ఓరియెంటేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ రుచి, శుభ్రత పాటించాలని మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు అశోక్‌రెడ్డి, సంపత్‌కుమార్, సునీత ఉన్నారు.

టెడ్ ఎడ్‌కు విద్యార్థిని ఎంపిక

సైదాపూర్: అంతర్జాతీయ స్థాయిలో ఇంగ్లిష్ వక్తలను తయారు చేయడానికి ఏర్పాటు చేసిన టెడ్ ఎడ్ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెన్నంపల్లి ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థిని మొలుగూరి సహజశ్రీ ఎంపికైంది. కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాలతో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికి తీయడానికి పారమిత స్కూల్ యాజమాన్యం టెక్నాలజీ ఎంటర్‌టైన్‌మెంట్ డిజైన్ ఎడ్యుకేషన్(టెడ్ ఎడ్) కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇంగ్లిష్ లాంగ్వేజ్‌పై క్వాలిటీ, ఇన్నోవేషన్, క్రియేటివ్ ప్రజెంటేషన్ ఆఫ్ ది టాక్ ప్రోగ్రాంలో జిల్లా స్థాయిలో 40 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ఇంగ్లిష్ టీచర్ ప్రవీణ్‌కుమార్ శిక్షణలో సహజశ్రీ టెడ్ ఎడ్‌కు ఎంపికైంది. స్కూల్ యాజమాన్యం నుంచి ఎంపిక పత్రం అందుకుంది. శుక్రవారం విద్యార్థినిని టీచర్ ప్రవీణ్‌కుమార్, ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, హెచ్‌ఎం ప్రభాకర్‌రెడ్డి టీచర్ల బృందం కేతిరి శ్రీనివాస్‌రెడ్డి, జయగోపాల్‌సింగ్, సత్యనారాయణరెడ్డి, కుమార్, జయప్రద, పద్మ, జ్యోతి, నళిని, సీఆర్పీ రమేశ్ అభినందించారు.



ఎంపికపత్రం అందుకుంటున్న సహజశ్రీ



కేటీఆర్‌కు ఘన స్వాగతం

తిమ్మాపూర్: కరీంనగర్ కార్పొరేషన్ 8వ డివిజన్ పరిధి అల్గునూర్‌లో బీఆర్‌ఎస్ నిర్వహించిన దీక్షా దివస్‌కు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రావుల రమేశ్ ఆధ్వర్యంలో కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికారు. ఎల్‌ఎండీ గెస్ట్ హౌస్ వద్ద కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అమవీరుల స్తూపానికి నివాళి అర్పించారు. భారీ బైక్ ర్యాలీతో సభా ప్రాంగణానికి చేరుకున్నారు. అలుగునూర్ చౌరస్తాలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సభ విజయవంతం చేయడానికి కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు దేవేందర్‌రెడ్డి, రమేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

జమ్మికుంట/చిగురుమామిడి: దీక్ష దివస్‌కు జమ్మికుంట, చిగురుమామిడి మండలాల నుంచి బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు.

- **కిరాణా దుకాణంలో చోరీ**

హుజూరాబాద్: సిర్సపల్లి క్రాస్‌రోడ్డులోని కిరాణా షాపులో గురువారం అర్ధరాత్రి చోరీ జరిగింది. షట్టర్ తాళాలు పగలగొట్టి రూ.1.5 లక్షల విలువగల వస్తువులు, రూ.4 వేలు ఎత్తుకెళ్లారని, పోలీసుల కు ఫిర్యాదు చేశానని యజమాని సంతోష్ తెలిపాడు.

- **ప్రభుత్వ మోసాలను వివరించాలి**

హుజూరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ మోసాలను ప్రజలకు వివరించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్‌రావు పార్టీ కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం పట్టణంలో నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా హామీలను అమలు చేయలేదని, ప్రభుత్వ మోసాలను ప్రజలకు తెలియజేయడానికి డిసెంబర్ 2, 3 తేదీల్లో నియోజకవర్గ వ్యాప్తంగా బైక్ ర్యాలీ, 5న పట్టణంలో బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమం విజయవంతానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

- **పొలంలో కంకర లారీ బోల్తా**



గన్నేరువరం: మండలంలోని గునుకులకొండాపూర్ గ్రామ శివారులో శుక్రవారం ప్రమాదవశాత్తు కంకర లారీ పొలంలో బోల్తా పడింది. డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. గుండ్లపల్లి నుంచి ఇల్లంతకుంట మండలం పొత్తూరు వరకు చేపట్టిన రహదారి విస్తరణ పనుల్లో భాగంగా కంకర లోడుతో వెళ్తున్న లారీ అదుపు తప్పి గుండ్లపల్లికి చెందిన రైతు వడాల రాజిరెడ్డి పొలంలో పడిపోయింది. నారుమడిలో లారీ పడిపోవడంతో నష్ట ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని రైతు డిమాండ్ చేశాడు.

గుండెపోటుతో రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ మృతి

హుజూరాబాద్: హుజూరాబాద్ ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పనిచేసిన అప్పల రాములు(60) గురువారం గుండెపోటుతో మృతి చెందారు. శుక్రవారం రిటైర్డ్ ఆర్టీసీ కార్మికులు బండారి, రవీందర్, నరసయ్య, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, నారాయణ మృతదేహానికి నివాళి అర్పించారు.